గోలకొండ పత్రిక

103535

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2185

సంపుటము ౨ | ప్రభవ సంవత్సర మార్గశిర శు॥ ౨ శనివారము (౨౬ నవంబరు ౧౯౨౭) | సంచిక ౫౫

అధిక ప్రసంగాలు

మన దేశంలో సంస్కర్తలు ప్రచారం చేయగా ఉపన్యాసాలిస్తూ ఇప్పుడు వైశ్య సంఘంలో ఒక వితంతూద్వాహము జరిగింది. దీనికి కొందరు నాటి శెట్లు లెక్కవాళ్ళు తమ సొమ్ము మూసినట్లు చేయుచున్నారు. * * * *

పాపమెరుగని ఒక స్త్రీ శాస్త్ర విరుద్ధంగా ఒక పురుషుని చేపట్టితే మాత్రం తప్పని బహిష్కారానికి బయలుదేరుతారు. రహస్యంగా ఏమి జరిగినను, వారు కూడ తమ శౌర్య ప్రతాపాలు ప్రదర్శించి శాంతంగ వుంటారు. ఇది ప్రస్తుతం హిందూ సంఘం చేయుచున్న పని.

* * * *

దీనితో పాటు ఇదేవారంలో ఒక ఆంధ్ర జిల్లాలో చిత్రం జరిగింది. ఒక బ్రాహ్మణ కన్యకు తల్లి దొంగ వివాహం చేయించింది. తండ్రికి తెలిసి తాళి తెంపివేశాడు. ఇక ముందు తండ్రిచేయు వివాహమును పెద్దలందరేమంటారో?

* * * *

పునర్వివాహమా! పెద్దలు దీనికట ఆ మాట వుచ్చరించరాదు. కాని ఆయన ఒక చమత్కారం చేయవచ్చును. తెంపిన తాళిని రహస్యంగా మళ్లీ పిల్ల మెడలో వేసి మళ్లీ వివాహం లేకుండా చేయవచ్చును. ఈ రీతి శాస్త్రోచ్చరణ చేయవచ్చును. పెద్దలే చక్కగా నడపకుంటే పిన్నలు చెడిపోరూ! పునర్వివాహం స్త్రీలకు శాస్త్రోక్తాలు లేకుండ వచ్చును. కాని పురుషులు మాత్రం ఏమి వయస్సున్నవారైనను, ఎన్ని వివాహాలయినను చేసుకొనుటకు శాస్త్రములు కలవు కాబోలు!

* * * *

యీ వారంలో ఒక పుస్తకమునకు అనర్హమని మను శ్లోకం పంపబడినది. దానివలన పోటు వారికేలాభము కలిగింది. ఎందుకంటారా? అరబ్బా తేనెలు విక్రయించే వారు కొలబా వీక్ అంటించినారు. ఉత్సవమునందు పాల్గొన్న వారికేదిగనో ఆ అర్జీ మూడి బడ్డాది. పోనివారికి మాత్రం నష్టం కలిగినది.

* * * *

పత్రికాపాఠకుడొకడు ,,కటీల ప్రభుతీ,, ,,మాశ్రా బా సుబరంగవల్లి'' ,,తొరుర పేటము'' అను పదములు కొన్ని నిఘంటువులు వెదకొనట. కాని వాని అర్థం కనబడలేదట. మూడు తయారయ్యే ఆంధ్ర నిఘంటువులలో తప్పక వుండవచ్చు.

* * * *

ఒక గ్రామం సమాచారంలో ఈ వాక్యం కనబడ్డాది.

,,కోమల మధురాభి రూపిణియగు శారద యామిని కాంత శోభాయత ప్రకృతి ఆత్మ పూజార్హ త్రిప్పిన లతాంత సంతతియుతె, విరహమున కారుణ్య లావణ్యాదిమగు సమ్మతికరువి జాడి కరంగినవారద, కొబ్బరికముల మాడ్కి, గ్రాతించర తరవ్ని తేథిప దాంపత్యమున కలది గాంచినది తెల్లరు దోసిటుల జరిగిన సమ్మతము లనంగని ప్రారంభించు వివాహము స్త్రీపర్వ్రతములు, పాతివ్రత్యధర్మములు గాన్పింపనగు'', అని దేనిని చెప్పెను. ఇది చదివి కొందరు యిది ఏమియయిన మంత్రమా అని చెదరినారట. కొందరు పండితులు జైమిని భారతము వ్రాసిన కవి మళ్లీ అవతరించాడని అన్నారట. ఏమి తెలియని వారు ఇదేమి అవకతవక వ్రాత అని అన్నారట. ఒక పెద్ద మనిషి సమాచారాలు వ్రాయునప్పుడు ఈ సమాసాలు, అలంకారాలు, ఉపమానాలు ఉంచుకయా అని ముఖము చిట్లించి వాడట.

* * * *

కాని సమాచారాలు యిలాగే వుంటావి. ఎందుకంటే ఒక గ్రామంగూర్చి, అధికారుల గూర్చి ఏమి వ్రాస్తాడో తెలుపుటకు తర్జుమా చేయుటానికి వున్న వుద్యోగి భాషాంతరీకరించ దలచితే ఏమి తెలియక నెత్తి చేతులు బెట్టుకోవలసిందే.

* * * *

ఈ వారంలో మోటారు ప్రమాదాలు మూడు జరిగినావి. గుఱ్ఱపు బండ్లకు నష్టం కలిగినావి. ఒక గుఱ్ఱం తప్పక చచ్చినాది. కనుక ఆమెరికాలో వలె గుఱ్ఱపు బండ్లు లేకుండా చేయాలె. మోటారు వేగంలో అక్కడక్కడ నున్న రెండవ పలకలు నోడంపై దుమ్ము క్రమ్ముటచే కండబడవు. కాన వానిని ఇంకా పెద్దక్షరాలలో వ్రాసిపెట్టాలె. ఇదే చేయవలసిన పని.

ప్రజాపాలనము

లార్డుగ్రేగారు

రాజకీయాధికారమును దేశీయులలో నొక వర్గమునకుగాని కొన్ని వర్గములకుగాని ప్రత్యేకముగా నొసంగి కొన్ని వర్గములకు దానితో సంబంధము లేకుండ చేసినచో అధికార దుర్వినియోగము జరుగునని చరిత్రవలననే సిద్ధమైనది. సమ్యగ్ ప్రజాప్రతినిధి సభా ప్రభుత్వము నేర్పరచుటయే కర్తవ్యమని స్థిరపడుచుండెను. కాన దానినిగూర్చి రాజకీయ సంస్కర్తలు దీక్షబూనిరి. అది సిద్ధించినది గాని దానివలన అనర్థములన్నియును తొలగునను నాశమాత్రము విఫలమైనది. దొరతనము అన్యాయముగను దుష్టముగను ప్రజా పీడకముగను కష్టములను కలిగింపకుండను నుండుటలేదు. అన్యభాగములవలన కలిగిన యిబ్బందులనుగూడ తొలగించుటలేదు. ఇపుడు ప్రజా పరిపాలనమే ఆక్షేపణలకు గురియై యున్నది.

ప్రజా ప్రభుత్వమువలన సమర్థత యేర్పడదనునది ఆక్షేపణలలో నొకటి. ఇపు డట్టిసమర్థులు కొందరు కలరని విమర్శకు లంగీకరించెదరు. ప్రజలు అధికార స్వాములుగాను ఉదాసీనులుగాను యుండినపుడు అధికారము అల్ప సంఖ్యాకుల హస్తగతమై యుండును. అపుడు వ్యక్తులు మహోన్నతి పొందిన జనులు కలుగుట సుకరము. న్యాయమైనదగుటయును స్వాతంత్ర్యమును నిలుపుకొనుటయు నిపుడు సాధ్యమా? అనునది మరియొక ముఖ్యమగు ప్రశ్నయై యున్నది. నిరంతరము ఉపన్యాసముల నొసంగుచు అవాస్తవికులు పని చేయుచుండినచో మేధాశక్తి మందము కాదా? అధికముగ నుపన్యసించుటవలన కలుగుహాని వెంటనే గోచరింపకున్నను అది అల్పము కాదు. తగు మాత్రముగా నుపన్యసించుచుండుట లాభకరమే. దానివలన మేధాశక్తి వికసించును భావములు విస్పష్టమగును. నిరంతరము నుపన్యసించువారు ఆలోచించి సిద్ధపరచుకొనకుండనే ప్రసంగించుచుందురు.

ప్రజా పరిపాలనలో గల లోపములను చూపించుట సులభమే గాని వానివలన కలుగు బాధ యేమియును లేదు. మానవుని కృషి యెంతయును లోపభూయిష్టమే కాన దానిని ఆదర్శముతో పోల్చి విమర్శించుట పొరపాటు. రష్యాలో జారు ప్రభుత్వమును తొలగించి ప్రభు పరిపాలనము నేర్పరచుటకు ప్రయత్నింపగా దానిని ప్రజలు నిరసించి కూలద్రోసిరి. ఇటలీలోగూడ పార్లమెంటు పరిపాలనము విరమింపబడెను. ఇటలీలోని ప్రస్తుత (ఫాసిజం) విధానమును బ్రిటను అమెరికా దేశములవారుగూడ చాల ప్రశంసించుచున్నారు. దానివలన శాంతి కలిగినది. సొత్తునకు భద్ర మేర్పడినది. నిరంతరాయముగా పని జరుగుచున్నది. అని వారందురు. ఇది యెంతవరకు స్థిరముగా నుండునో? దీనివలన ప్రజాభివృద్ధి కలుగునా? అను ప్రశ్నలకు కాలక్రమముననేగాని ప్రత్యుత్తరము లభింపవు.

ఒకసారి నిర్ణయింపబడిన విధియును వానితో నెసాధారణముగా అంగీకరింపబడును గాని స్థిరముగా నుండదు. [illegible] స్థిరముగా నుండదగినది. ప్రజా పరిపాలనము సఫలమగుటకు ప్రజల వర్తనమే ఆధారము. ప్రజల వర్తనము ముఖ్యముగా నున్నచో నది సఫలమగును. లేనిచో విఫలమగును. బ్రిటనులో ప్రజా పరిపాలనము క్రమాభివృద్ధిని బడసినది. 300 ఏండ్లనుండి యీ అభివృద్ధి జరుగుచున్నది. బ్రిటీషువారు వ్యక్తి స్వాతంత్ర్యమును వాక్స్వాతంత్ర్యమును పత్రికా స్వాతంత్ర్యమును ముఖ్యముగా కోరెదరు. మత రాజకీయాది సకల విషయములనుగూర్చి తన అభిప్రాయమును తెలుపుటకు ప్రతి వ్యక్తికిని స్వాతంత్ర్యముండవలెను. నేరము చేసినవారిని న్యాయస్థానమున విచారణ చేయవలెను. నిరంకుశముగ కారాగృహమున నుంచకూడదు. అనవసరముగా ప్రజల నిత్యకృత్యముల కభ్యంతరమును కలిగింపకూడదు. ఇదియే బ్రిటనులోనున్న పద్ధతి. ఈ విషయములలో దేనికైన భంగము కలిగినచో పార్లమెంటు సభ జరుగుచున్నచో వెంటనే ఆసభలో ప్రశ్నింపబడును. దానికి దొరతనము వారు సమాధాన మీయవలెను.

బ్రిటనులోను అమెరికాలోనుగూడ ప్రజా పరిపాలనమే కలదు. రెండు పద్ధతులలోను లాభములు నష్టములుగూడ కలవు. అమెరికాలో ప్రభుత్వము శాసన సభకు బాధ్యము కాదు. శాసనసభ్యులు దానిని కదపలేరు. కాని అమెరికా దొరతనమునకుగల అధికారము కొద్ది. బ్రిటనులో పార్లమెంటు కామన్సు సభలో ప్రభుత్వ పక్షము ప్రబలముగా నున్నచో దాని కధికమగు నధికారముండును. కాని [illegible]ము. అమెరికా ప్రభుత్వ విధానముకంటె బ్రిటీషు ప్రభుత్వ విధాన మస్థిరమని యనవచ్చును. కాని ప్రజా స్వాతంత్ర్య సంరక్షణమునకు బ్రిటను విధానమే చాల అర్హమును సద్యః ఫలదమునగును. బ్రిటనులో వ్యక్తి స్వాతంత్ర్యమే ముఖ్యతమమగు విషయము. జాతి సంరక్షణమే ప్రధానము ప్రభుత్వమునకదియే ముఖ్య కర్తవ్యము. న్యాయశాసనము నుల్లంఘింపగూడదు. దానిలో లోపముండినచో పార్లమెంటు సభలో దానిని సవరించుటకు ప్రయత్నింపవలెను. యుద్ధములు మున్నగునవి కలిగినపుడు ప్రజల స్వాతంత్ర్యమును తగ్గించుటకు పార్లమెంటువారే అనుమతి నొసగెదరు కాన అది తాత్కాలికమే.

ప్రజా పరిపాలనము గల దేశములలో ప్రభుత్వ విధానమును మార్చు [illegible] శాంతియుత మార్గముగా నుండవలెను. ఇదియే దీని యందున్న అతిశయము.

ప్రజా పరిపాలనమునకు ఉత్సాహము మరియు దూరదృష్టి యునుగూడ అవసరము. ఉత్సాహము లేకున్న నెట్టి అభివృద్ధియును కలుగదు. దూరదృష్టిలేనిచో సదుద్యమము జేయరాదు. కలిగిన అభివృద్ధికి భంగము కలుగకుండ నూతనాభివృద్ధి కలుగునట్లు చూడవలెను. భిన్నాభిప్రాయములు కలిగినపుడు రెండు పక్షములవారును కొంత త్యాగమునకు సిద్ధపడి సమాధానమునకు రావలెను. ఈ లక్షణము బ్రిటీషువారికుండుటవలన తీవ్రములగు సంఘర్షణములు కలిగినను గూడ మరల ఐకమత్య మేర్పడుటకు వీలగుచున్నది. ఇది లేనిచో సామ్రాజ్య మేర్పడియే యుండదు. సామ్రాజ్యపథమున క్రొత్తగా స్థిరపరుపబడిన నీతి నియమము లేవి? వివిధ దేశములలో ఆచరణలో నున్న విషయములే మరల స్థిరపరుపబడెను. ఇట్టి రాజనీతిజ్ఞత ప్రశస్తము [illegible] గాని చాల ఉపయుక్తము మాత్రమగును. ఈ రాజనీతిజ్ఞత యున్నవారు [illegible] తామున్నదానిని గమనింపరు. సిద్ధాంతములను దర్శింపరు విషయములను మాత్రమే గమనింతురు. ప్రజా పరిపాలనమునకు జ్ఞానముకంటె వర్తనమే ముఖ్యము. విద్యవలన వివేకములు మరింత స్థిరపడవచ్చును గాని తొలగవు.

అఖిల భారత విద్యార్థి మహాసభ

ఈ సభావేశమునం దుపన్యాసములు చేయ దలచిన వారు కార్యదర్శి [illegible] అంగప్ప నాయుడు గారికి, మద్రాసునకు వ్రాసికొనవలయును. ఈ యుపన్యాసములు పరస్పర ప్రశ్నోత్తర రూపమున ముద్రింపబడును

వివిధ విషయములు

జమీందారుల సభ

ఈ వారమున చెన్నపురి యందు దర్భాంగా మహారాజాగారి అధ్యక్షతన యీ సమావేశము జరిగినది. ఆహ్వాన సంఘాధ్యక్షులగు పిఠాపురము మహారాజా గారు జమీందారుల కింకను శాసన సభలలో ప్రాతినిధ్యము చాలదనియు, రాయలు కమిషనందు వారికి స్థానము లేదనియు, ఇస్టేటుల్యాండు అక్టు సవరింప బడవలయు ననియు, సూచించిరి. అధ్యక్షులు జమీందారులు తమ గౌరవము కాపాడు కొనవలయు ననియు, సాంఘిక ద్వేషమును పోగొట్టుటకు పాటు పడవలయు ననియు, రాయలుకమిషను రిపోర్టు తమ హక్కుల గూర్చి నివేదించవలయు ననియు, వాక్రుచ్చిరి.

రాయలుకమిషను చట్టము

ఈ చట్టము ప్రభువుల సభలో మూడవ పర్యాయము ఆమోదింప బడినది.

చీనా పరిస్థితులు

పోరాటములు జరుగుచున్నవి. హ్యాంకింగు నుండి ౧౧౦౦ మంది గాయములుపొంది వచ్చిరి. హాయంగుచింగు సైనికులకు చాలనష్టము కలిగినది. ఇతడు పారిపోయెను. కార్మిక పక్షము వారు క్యాంటను పట్టుకొనుటకు ప్రయత్నించు చున్నారు.

క్యాంటనుగు రాష్ట్రీయుల కలవరము కలిగినది. ౯౦ లక్షలమంది కష్టపడు చున్నారు.

ఆంధ్రవిశ్వ విద్యాలయము

ఈ నెల ౧౯ వ తేది బెజవాడయందు అకడమిక్ కౌన్సిలుసభ జరిగినది. అందు బి. యస్ సి. డిగ్రీని క్రొత్తగ యేర్పాటు చేయుటయు, పోస్టుగ్రాడ్యుయేటు, ఆనర్సు కోర్సులకు ప్రణాళిక నంగీకరించుటయు, కళలు శాస్త్రములు ఒకే చోట అభివృద్ధి కావలెననియు, యూనివర్సిటీ ఉపాధ్యాయ నియామకము గూర్చియు తీర్మానములు జరిగినవి.

దేశీయభాషల మహాసభ

మైసూరు విశ్వవిద్యాలయము సెనేటు నందు అఖిలభారత దేశీయభాషల మహాసభ జరుపుటకు తీర్మానింప బడినది.

మహాత్ముడు

గాంధీ మహాత్ముడు ఈ నెల ౧౭ వ తేదీ సేగాం నుండి బయలుదేరును. డిసెంబరు మొదటి వారమున గంజాం మండలము సంచరించెదరు.

మహాత్ముడు సిలోను భారతీయులను భారత దేశము యొక్క నాగరికత, విజ్ఞానము ప్రతినిధులుగ తలంచవలయునని హితవుగ బలికిరి. మిషనరీలకు పాపముల క్షమాపణ గూర్చి యుపన్యసించిరి. దక్షిణాఫ్రికా మంత్రులగు [illegible] గారిని దర్శించిరి.

రాజప్రతినిధిగారు

వీరిని [illegible] యూరోపియను వారు [illegible] గావించిరి. వీరు అహమదాబాదు దర్శింపనున్నారు.

వీరు అండమానగరము రాయలు కమిషను గూర్చి మాట్లాడుటకై పోయెదరనువార్త అసత్యమని తేలినది.

ఈజిప్టు నూతన అధ్యక్షుడు

ముస్తఫా నహాసు పాషా అధ్యక్షుడుగ ఎన్నుకొన బడెను.

మాలవ్యాగారి సూచన

పండిత మదనమోహన మాలవ్యాగారు హిందూస్థాను టైమ్సులో రాయలు కమిషను గూర్చి తమ అభిప్రాయము తెలుపుచు ఆంగ్లేయ రాజనీతిజ్ఞులు ఆటలాడుట మాని శాశ్వత ఆపకీర్తి పాలుబడకుండ నుండవలెననియు, బ్రిటిషువారు బుద్ధి పూర్వకముగ వాగ్దానముల మరచి పోవుచున్నారనియు, కనుక బ్రిటిషు వారు యికనైన బుద్ధి తెచ్చుకొని భారతీయుల అభిప్రాయముల నంగీకరించక పోయినచో తీవ్రమగు బహిష్కారము కొనసాగించుటకు తగిన కార్యక్రమమును త్వరలో ప్రకటింతుమనియు, వ్రాసిరి.

నెల్లూరు తుపాను

ఈ నెల ౨౭ వ తేది చెన్నపురి నెల్లూరు తుపాను బాధితుల సహాయార్థము పౌర సభ జరిగినది. గవర్నరుగారు గోష్ఠిలో ప్రభువుగారధ్యక్షత వహించిరి. బాధిత నివారణ సంఘ మేర్పడినది.

జార్జిజోసెఫ్ గారి అభిప్రాయము

రాయలు కమిషను గూర్చి తెలుపుచు జార్జిజోసెఫ్ గారు శాసన సభలు బహిష్కరించ వలయుననియు, గాంధీమహాత్ముని పలుకుల రాజకీయ రంగమున నిలుపవలయుననియు తెలిపిరి.

స్వరాజ్య విధానము

కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీమాన్ శ్రీనివాస అయ్యంగారు రాష్ట్రీయ మహాసభలును, ఇతర ప్రముఖులును, స్వరాజ్య స్కీము డిసెంబరు ౧౦ తేది వఱకు తయారు పరుపవలయునని ప్రకటించిరి.

మద్రాసు కాంగ్రెసు వసతులు

మద్రాసు కాంగ్రెసు సన్నాహ సంఘ కార్య నిర్వాహకులు కాంగ్రెసుకు వచ్చు వారికొఱకు ౧౦౦ గదులు తయారు చేయబడినవనియు, ఒక్కొక గది యందు స్నానమునకు, వంటకును ప్రత్యేకప్రత్యేక వసతులు చేయబడినవనియు, దీనికి రు ౩౦ లు తీసికొన బడుననియు, ప్రకటించిరి.

ముస్లింలీగు సమావేశము

ఈ సమావేశము డిసెంబరు ౩౧, ౩౦ తేదుల యందు లాహోరులో జరుగుననియు, సర్ మహమ్మదు షఫీ గారు అధ్యక్షులుగ నుందురనియు, డాక్టరు కిచ్లూ గారు తెలుపుచున్నారు.

భారతీయ రక్షణసంఘము

అండమానగరమున భారతీయ బాలికలను కాపాడుటకు పైపేరుగల సంఘము స్థాపింపబడినది.

అఫ్ఘనిస్తాను అమీరు

అఫ్ఘనిస్తానము రాజాగారు పతీ సమేతముగ డిసెంబరు ౧౦ తేది భారతదేశ సరిహద్దునకు చేరెదరు. అటనుండి కరాచీకి అదే దినమున వచ్చెదరు. అచట నావనెక్కి బొంబాయి చేరుదురు. బొంబాయి నగరమునందు రాజప్రతినిధిగారితో కలసి డిసెంబరు ౧౫ తేది అఫ్ఘనిస్తానమునకు బయలు దేరుదురు.

రైల్వే బోర్డు: భారతీయులు

కామన్సు సభయందు వింటర్టన్ గారిని రైల్వే బోర్డులో భారతీయుల కేల ప్రాతినిధ్యమీయబడ లేదని ప్రశ్నింపగ రైల్వే పరిపాలనా సమర్థులును, అనుభవజ్ఞులును భారతీయులలో లేరని ప్రత్యుత్తర మిచ్చిరి.

అమెరికాలో ప్రచారము

మిస్ మేయో వ్రాసిన విషయములు అసత్యము అని ప్రకటించుటకు అమెరికాకు రాజకీయ నాయకు లను పంపవలయుననియు, అచట కాంగ్రెసు శాఖ స్థాపించవలయుననియు, అమెరికా భారతీయులు అభిప్రాయ పడుచున్నారు.

రాట్నము

మహాత్ముడు కొమిల్లాయం దుపన్యసించుచు రాట్నము ఆర్థిక నాగరికత సందేశమును బోసంగుచున్నదనియు. దానివలన నిరాడంబర జీవితమును గడప వచ్చుననియు, దీర్ఘదర్శిత్వము కలుగుననియు, వాక్రుచ్చిరి. అచ్చట ప్రజలకు మద్యపాన నిషేధము గూర్చియు, అస్పృశ్యతా నివారణము గూర్చియు, ప్రబోధించిరి.

ఇండియా చీనా వ్యాసకర్త

"ఇండియా చీనా" అను వ్యాసము వ్రాసిన స్ప్రాటు గారిపై నేరము మోపబడి విచారణ జరుగు చుండెను కదా! అడ్వకేటు జనరలు వ్యాసకర్త ప్రజలను ప్రభుత్వముపై తిరుగబడునట్లు చేయుటకై సుద్దేశముతో వ్రాసెనని జ్యూరీకి తెలిపెను, నిందితుని న్యాయవాది నిందితుడు సామ్రాజ్యతత్వము, ధనత్వమునకు వ్యతిరేకము వ్రాసెను గాని బ్రిటిషు పరిపాలనముగూర్చి కాదనియు, వాదించెను. న్యాయమూర్తి నిందితుని విముక్తుల జేసెను.

మిస్టర్ జానిస్ పెంకె

వీరు లాట్వియా విశ్వ విద్యాలయము నందు భూగోళ శాస్త్ర ప్రతినిధులు. వీరు సిలోను, హిందూస్థానమునందు "దేశములు, అచటివారలు" అను గ్రంథమునకు విషయములు సంపాదించుటకై వచ్చియున్నారు. వీరు [illegible] సైకిలుపై [illegible] ప్రయత్నించెదరట.

స్థానిక వృత్తాంతములు

ప్రధాన సేనా నాయకులు

ప్రధాన సేనా నాయకుడగు నవాబు ఎల్ ఇదరూస్ బహదూర్ గారు శీతాకాలమున ఎల్లోర గుహలను దర్శించుటకు పోవుచున్నారు.

కస్తూరి చికిత్స

వైద్యోపచారముకై విలాయతు అందమునకు పోయిన మేజరు శేఖ మీర్జా గారు హైదరాబాదు చేరియున్నారు. వీరికి విమానమునందు గొప్ప ఆపరేషన్ చేయబడెను. వారికి ఆరోగ్యము దినదినాభివృద్ధి అగుచున్నది.

సన్యాసి

ఒక గొప్ప సన్యాసి పశ్చిమ జిల్లానుండి హైదరాబాదకు వచ్చి గౌలిగూడెములోని రామ మందిరమందు నివసించియున్నారు. సర్వము మెండగు [illegible] పులు వీరిని కలిసినను ఆహారము కలుగదట.

రెసిడెంటుగారి ఆగమనము

గౌరవ నిజాముల రెసిడెంటు సర్ విలియం బార్టను గారు నేడు పగలు ౧. ౩౫ గంటలకు స్పెషల్ ట్రెయిన్లో వెళ్ళిరి. గౌరవ నిజాముల ఎచ్. ఎం. క్రమ్మగారు అల్వాల స్టేషనులో రాత్రి ౯. ౩౫ గంటలకు బండిదిగి పోయెదరు.

ప్లేగు రిపోర్టు

అక్టోబరు ౨౪ వ తేదీ ౮ గురు వ్యాధిగ్రస్తులయి 3 గురు మరణించిరి. ఈ తేదీ వరకు ౩౦౬౯౧ టీకాలు తీయబడినవి.

హైదరాబాదునందు ౨౫ వ తేదీ ౮ గురు వ్యాధిగ్రస్తులయి ౬ గురు మరణించిరి. హెచ్చు క్యాంపులలో ౧౨౬౪౦ మంది నివసించుచున్నారు. ౧౭౬౯౧ టీకాలు తీయబడినవి.

సర్ ఫరీదూంజంగు ముల్కీ

వీరు స్నానము గదియందు కాలుజారి పడినందున స్వల్పముగా గాయము తగిలినది. ఇప్పుడు ఆరోగ్యము పొందుచున్నారు.

మోటారు ప్రమాదము

గురువారము నాటి రాత్రి ౧౧. ౩౦ గంటలకు కేదార్ ప్రసాదు [illegible] మోటారు నడిపించుచున్నప్పుడు ఘటనసంభవించినది. బండి అతివేగముగా పోవుచుండినదట. ఘటనకు గాయములు తగిలినవి. ఇప్పుడు వారు స్వస్థత చెందుచున్నారు.

బాల భటులు

జాంబోరి గనబడు స్కౌటు జాంబోరీ (Scout gamboree) కి హైదరాబాదు నిజామాబాదు నుండి [illegible] బాలభటులు పోవుచున్నారు.

స్టేషను [illegible]

[illegible]

హైదరాబాదు నగరములోని వైశ్యమహాసభ

[illegible]

నిన్నటిదిన మీ సభ [illegible] సాయంత్రము ౫ గంటలకే ఆరంభమయ్యెను. నగరము యొక్క [illegible] పెద్దలు చిన్నలు వచ్చియుండిరి. శ్రీయుత [illegible] వెంకటేశ్వర రావుగారి యుపపాదనము, [illegible] యనుమోదనముతో జరిగిన పిమ్మట మహా [illegible] హనుమంతరావుగారు అధ్యక్షులుగా నేర్పడిరి. వితంతూద్వాహములు వైశ్యులలో చేయదగునా వలదా యను విషయమునుగూర్చి ఆనాటిసభ యుద్దేశింపబడినదనియు, పక్షపాతము లేకుండ అనుకూలవాదియొకరును, ప్రతికూలవాదియొకరును, (౨౦) (౨౦) నిమిషములు ఉపన్యసింప వచ్చుననియు, దూరదూరము నుండి క్యాంపులనుండి వచ్చినవారు, స్వస్థలములకు పోవుటకు వీలగునట్లు (౮) గంటలకు సభ ముగియునట్లు సభాసదులు తోడ్పడవలయునని యు అధ్యక్షులు ప్రార్థించి కార్యక్రమము నారంభించిరి. వితంతూద్వాహమునకు అనుకూలవాదిగా శ్రీయుత ఆదెమ్మ గుప్త (కొండపల్లి) గారు ఉపన్యసించిరి. ఉపన్యాసములోని ముఖ్యవిషయములు ౧. గర్భాధానము జరుగుటయే వివాహమునకు ప్రధాన కార్యము కానందున భర్త చనిపోయిన స్త్రీలు అవివాహితలు. ౨. బ్రహ్మచర్యాశ్రమమును స్త్రీ పురుషులు ఇరువురి విషయమునను కోరదగినదియును, ఈ ఆశ్రమమునకగ్గుటయుగ్య హాస్యాశ్రమము పాడుగనుటయు జరుగుచున్నది. ఇదిబాగులేదు. ౩. శాస్త్రములు కొలాహలపాడు మూర్ఖనోందుచున్నవి. ౪. పిరికలు వివాహములు లేకుండుటనగా వానప్రస్థాశ్రమమునకు భిన్నముగ నుండును. ౫. అప్పుడుపుడికల స్త్రీరత్నములు పూజనీయులు ౬. వివాహము [illegible] వారివిషయమును వచ్చే విధానమున్నది. ౭. వివాహములు లేకపోవుట వలన భ్రూణహత్యాదిదోషములు జరుగుచున్నవి ౮. ఆచారములనిర్ణయించుటలో స్మార్తశ్రోత్రులు ప్రధానములుగావు. యుక్తముకైన దానిని మాత్రము చూడవలయును.

తరువాత ప్రతికూలవాదిగా మాట్లాడువారు వైశ్యులలో నెవరును సిద్ధముగా లేనందున, సభాసదులలో బహుజనాభిప్రాయానుసారము బ్ర శ్రీ వరసింహాశాస్త్రిగారు ఉపన్యసించిరి. వీరి ఉపన్యాసము లోని ముఖ్యవిషయములు, (౧) అన్నివిధములైన వివాహములు వైదిక పద్ధతిననుసరించియే జరుగుచున్నవి. (౨) ఒక గోత్రమునుండి వివాహవిధివలన ప్రవేశించిన కన్యయొక్క గోత్రము మరల మారదు. (౩) ఒకరికి దానము యియ్యబడిన తరువాత దానము రద్దగుటకు శాస్త్రము అంగీకరింపదు. (౪) శాస్త్రము పునర్వివాహము అంగీకరింపబడి యున్నది (నష్టే మృతే ప్రవ్రజితే....... శ్లోకమునకు సరియైన [illegible] అది వివాహానంతరమున పరిపూర్తి కొరకు పూర్వమును చనిపోయిన స్త్రీల విషయమున మాత్రమే చెల్లును. [illegible] విషయములలో చెల్లదు. (౫) వివాహ సంస్కారములలో [illegible] [illegible] ఘనలదు వివాహము [illegible] [illegible] శాస్త్రసమ్మతింపదు.

అధ్యక్షులు ఉభయ పక్షముల వ్యాసములు విన్న పిమ్మట [illegible] మహాజనుల యెదుట పెట్టిరి. [illegible] ఈ విషయమును చర్చకు ప్రాముఖ్యత పెట్టుటకు సర్వసభలో [illegible] శ్రీయుత వెంకటేశ్వర రావుగారు అధ్యక్షులుగా నుండు సమావేశములకు, హైదరాబాదు మున్నగు చోట్ల నుండి కన్యకా పరమేశ్వరీ సమాజ కార్యనిర్వాహకుల ప్రార్థనపై వచ్చిన వైశ్యసోదరులకు సమాజము పక్షమున వందనము లర్పించిరి. అధ్యక్షులు ౨ కార్యారంభమునకు కార్యాంతమునను పుష్పమాలా లంకృతులై ౨. కీర్తనలు పెట్టిన తాంబూలములతో సభ ముగిసినది.

ఇట్టి ముఖ్య సంబంధ విషయమున వైశ్యము తో పరిచయము సుమారు రెండు వందలకు మించిన వైశ్యసోదరులను ఒక చోట గూర్చి ఉభయపక్షముల యుపన్యాసములను చేయించి సంభాషణ కార్యము నెరవేర్చిన, సమాజ కార్యదర్శి శ్రీయుత మిర్యాల రామలింగయ్య గారును, సహాకార్యదర్శి వరసింహులు గారును ప్రశంసనీయులు

పాములను కూరగా వండి భక్షించుట

టోకియోలో (జాపాను) గింజా అను ముఖ్యమగు బజారు వీధిలో ఫలహారపు అంగడిని శెట్టి పాము లను, కప్పలను, తాంబేళ్లను, కూర వండి విక్రయించుచున్నారట.

చారలున్న పాములను అన్నిటి కన్నా రుచిగా నుండునట, నరములు బలహీనత పోవునట. సాధారణముగ ఆరోగ్యమునకు మంచిదట.

సాధారణముగ బలహీనముగ నున్న వారు నత్త గుల్లలవంటి చిన్న జీవులను గల్గుననియు [illegible] ములో ప్రకటనలను ఆరంభించిరట.

నగరములో ఇతరహోటళ్లలోను ఇట్టివి కొనవచ్చునట. కిటికీలమీద అద్దములలో ప్రదర్శించుచున్న పాములనే ప్రాణములతోనే తినునట. పాములను కొన్నను, ప్రాణములతోనే మర్దన చేసికొన్నను మంచిది యని చెప్పుచున్నారు.

ఇందుకై ప్రత్యేకముగా పాములను పట్టువారు పనిచేసి మంగలి కత్తితో ప్రతి దినము చేయుదురట.

ఈ గింజా ఫలహారపు అంగడియందు నేటి దినము [illegible] అతిశుభ్రముగ, నిర్మలముగ వండును. ఒక మాసము నుండి ఉపయోగించిన పక్షులను, గడ్డి చెట్లను పురాతన వస్తువులను క్రిమిదోషము లేకుండ చేయుచుందురు. ఒకొక్క పక్షి ఒక్కొక్కటి పెట్టె లో ఉంచి ౪౦ రూపాయల ఖరీదగును.

ఒకని భార్యను ఎత్తుకపోయి

[illegible] విక్రయించుట

ఇంగ్లాండులో పడమటి ప్రాంతములో [illegible] మున్నావు సుబానను వ్యక్తి తమలపాకుల దుకాణ [illegible] పనిచేయుచున్న వాని భార్యను లేవదీసికొని పోయి మున్సిపలు అమీనునకు 100 మాసు రూపాయలకు అమ్మివేసెను. [illegible] శరీరమును 1200 రూపాయలకు అమ్మెను. 1500 రూపాయలు [illegible] మున్సిఫు వద్ద విడిచిపెట్టి పోయినప్పుడు చేత దమ్మిడీగూడ లేదట. మున్సిపలు కనెను లేక అమ్మివేసిన వాని [illegible] పోలిసు వారు అతనికి పదునెనిమిది మాసముల కఠిన శిక్షను విధించి 600 రూపాయలు జరిమానా వేసిరి.



వివాహ వయోనిర్ణయము

భారత శాసనసభలో హరవిలాస శారదాగారు వివాహ వయోనిర్ణయచట్టము ప్రవేశపెట్టియుండిరి. దాని కపస్మృతి గవబరచుచు శారదాపీఠ శంకరాచార్యులవారు రాజప్రతినిధిగారికి వ్రాసియుండిరని ప్రకటింపబడియుండెను. స్వామివారిది అసత్యమనియు తాము చట్టమును సంపూర్ణముగ నామోదించుచున్నామనియు, ప్రకటించు చున్నారు. భారతీయులు వారిసందేశము గమనింపదగియున్నది. ఇదివరలో హరిసింగు గవరుగారు కొన్నిమారు పర్యాయములు వివాహ వయోనిర్ణయముగూర్చి సూచించియుండిరి. కాని అవి సనాతనధర్మ పరాయణులకు నచ్చనందున విగిపోయినవి. ఈసారిమాత్రము శారదాగారిచే పూర్వాచార్యప్రియుల భావములను సంచరించి బాలికలకు పండ్రెండు సంవత్సరముల లోపుగను, బాలురకు పదునైదు సంవత్సరముల లోపుగను, వివాహము చేయరాదనియు, ప్రవేశపెట్టబడినది. ఇదికనీసకాలము. ప్రస్తుతము పై వయస్సులోపున వివాహములు బాలబాలికలకు అనుమగ జరుగుచున్నవి. అతిబాల్య వివాహములు శాస్త్రీయముగ కూడ అంగీకరించుటలేదనియు, మనుధర్మశాస్త్రమునందు వివాహము చేయువారు [illegible] నిర్ణయింపబడి యున్నదనియు, శంకరాచార్యులవారు తెలుపుచున్నారు. బాలికలకు పండ్రెండు సంవత్సరముల [illegible] వివాహము చేయుచున్న బాలవితంతువుల సంఖ్య తగ్గగలదు. [illegible] చట్టమునకు కూడ [illegible] బహుళ దేశీయులు [illegible]. మీరు హిందూసంఘము నకు [illegible] చెప్పవలెను.

అతిబాల్య వివాహములు శాస్త్రీయముగను, నైతికముగను, చాల హానికరములు. ఈ దేశపద్ధతుల నిర్మూలించుట ధర్మమును, న్యాయమును కూడ నై యున్నది. దీనివలన హిందూసంఘమునకు ఎంతయో మేలుకలుగును. బాలవితంతువుల సంఖ్య మితిమీరిన యీకాలమునను, బాలికలు వైధవ్యమనుభవించుచున్న ఈ సమయమునను, యీచట్టము వలన మహోపకారము కలుగగలదు.

శారదాపీఠ శంకరాచార్యులవారు హిందూ సంఘోద్ధారణమునకు తమ అభిప్రాయములు వెల్లడించి తోడ్పడినట్లు, ఇతర పీఠాధిపతులును, మఠాధిపతులును, తమతమ అభిప్రాయములు వెల్లడించవలయును. వీరందఱు బాల్యవివాహములు అనర్థమని ప్రజలకు నచ్చజెప్పిన ప్రభుత్వశాసనముల అవసరమే యుండదు. కాని దేశమునందిట్టి పరిస్థితులు కలుగలేదనియే చెప్పవచ్చును. కనుక హిందూసంఘోద్ధరణమునకు శారదాగారి బిల్లు శాసనరూపము త్వరలో నొందవలసి యున్నది.

ఈదేవిధముగ వికాంరాష్ట్ర శాసనసభవారు నొక చట్టము ప్రవేశపెట్టిన ఇచటివారలకు మహోపకారము చేసినవారగుదురు. బ్రిటిషు హిందూదేశమున బాల్య వివాహములు జరుగుచుండును. కాని ఇచట అధికముగా జరుగుచుండునని చెప్పిన పొరపాటు కాజాలదు. దేశీయులలో విద్యాగంధము లేనందున వారు మూఢాచారములను పట్టుకొని ప్రాకులాడుచున్నారు. ఎవరయిన నొకరు సంస్కారమునకు పూనుకొనిన వారిని బహిష్కరించుటకు ప్రయత్నింతురు. ప్రస్తుతము హైదరాబాదునందు జరుగుచున్న విషయములే ఇందుకు తార్కాణములు కాన హైదరాబాదు సంస్కారసంఘమువారు శాసనసభయందు శారదాగారి బిల్లువలె నొకచట్టము ప్రవేశపెట్టి ప్రభుత్వాంగీకారము పొందుట శ్రేయస్కరము

రాయలు కమిషను

రాయలుకమిషను చట్టముకానున్న సభలో యూడవచూరు చనునబడినది. కీలికూ [illegible] ప్రభువులసభలోను, కామన్సుసభలోను, నేటివఱకు జరిగియుండవచ్చును. లేబరు పత్యాలు అట్టహాసముచేసి భారతీయులకంటె తమకే హక్కు కలదని ప్రయత్నించిరి. ఏపార్టీవారయినను భారతీయులను మెప్పింపజాలరు. హిందూస్థానముకంతకు అర్హతగలవారు [illegible] తమ [illegible] ప్రజలను ప్రతినిధులుగా [illegible] బహిష్కరించుట యుక్తము.

ప్రాయములను కూర్చుకొని [illegible] మంగ తెలుపుచున్నారు. ఇతర భారతీయులను గత్యంతరమేమి! దేశీయులందరూ కమిషను బహిష్కరించుటకు తీర్మానించుటయే. అన్ని పక్షముల వారు చేతులు కలుపుటయే ఇకనయిన ను తరుణము మించిపోనులేదు. బ్రిటిషు రాజకీయపక్షములవలె మాతృదేశముగూర్చి అందఱు నేకమయి కమిషనును బహిష్కరించుట యుక్తము.

హైదరాబాదు వైశ్యులు, వితంతూద్వాహ సంస్కారము

గత వారమున నగరములోని విఖ్యాత వైశ్యులును ఆరెగ్గాం బాలాముకుందాల ఆదిపతులునగు శ్రీయుత పురం రంగయ్యగారు వితంతూద్వాహము చేసికొనవచ్చిన విషయము ఇచ్చటి వైశ్యులలో కొంత ఆందోళనము కలిగించినదనియు, శ్రీకన్యకా పరమేశ్వరీ సమాజముబారు నిన్న పాయంత్రము సమావేశపరచిన సభా వృత్తాంతమును వేరొకచో ప్రకటించియున్నాము. ఇట్టి సభను జరిపినందునకు సమాజము వారిని మేమభినందించుచున్నాము.

అయినను నగరమునందు ఇంత మార్గపు పని చాలదు. నిన్నటి సభలో జనుల యొక్క అనుకూల ప్రతికూల వాదములు కొన్ని మాత్రము పెట్టబడినవి. యదార్థమేమనగా, ఈ విషయమున గడచిన (౪౦) సంవత్సరములలో మన దేశమందు ఎన్నియో బాలవివాహములు జరిగినవి. వితంతూద్వాహము సర్వసముదాయ ప్రకాశము గాంచినది. అన్ని కులముల వారును దీనివలన లాభించుచునే యున్నారు. సికింద్రాబాదు వైశ్యులీ విషయమున ఇంతకు ముందే ముందునకు పోయిరి. మన నగరమున బ్రాహ్మణులలో కొన్నియో వివాహములిట్టివి జరిగినవి. ఇటీవల రెడ్లలో వైభవముగ జరిగిన వితంతూద్వాహము సుప్రసిద్ధము. కనుక ఈ సంస్కారము శ్రీఘ్రముగ వ్యాపించవలసినదే. కాని మా కభిప్రాయము కనుక ఇట్టి విషయముంనకై గొప్ప గొప్ప సభలలో చర్చయుండుటకంటె, నగరములోని వైశ్యుల బజారుల లోని వైశ్యులచేత నొకొక్కపెద్దను నేర్పరచి ఆట్టి పెద్దలందరి సమావేశమున విషయమును పరిష్కరించుట చాల సాధకమగును. అనుకూలముగను అగును శ్రీకన్యకాపరమేశ్వరి సమాజమువారి ఉద్దేశము ఇట్టిదేయని తెలియుచున్నది. ముందు జరుగనున్న సభలో ఈ యేర్పాటు చేయుదురని మా వైశ్యసోదరులకు సూచించుచున్నాము.



సవరణ

గత వారపత్రికలో న్యాయవాదీ యుద్ధభూమి సందర్భమున [illegible] ప్రకటింపబడినది. కాని [illegible]

గుల్బర్గా న్యాయవాదుల అభియోగము

వాదు.—శ్రీ బాలరావుగారు వగయిరా న్యాయవాదులు

ప్రతివాది.—మౌల్వీ సజ్జాదు మిర్జా సాహెబ్ ఎం. ఏ. వగయిరా. విద్యాశాఖాధికారులు.

విషయము: అగౌరవ పరచుట. సెక్షను ౫౦౦, సెక్షను ౫౦౪.

న్యాయమూర్తి నవాబు హాషిం యారుజంగు బహాదురు సమక్షమున.

ఈ అభియోగము విచారణ హైకోర్టునందు ౪ ౧౧ వ తేదినుండి జరుగుచున్నది. వాదుల పక్షమున ప్రసిద్ధ వకీలు [illegible] రావుగారు హైకోర్టు వకీలు, మౌల్వీ మహమ్మదు అస్గరు బారిస్టరు, రామచంద్ర నాయకు బారిస్టరు, గార్లు వాదించుచున్నారు. ప్రతివాదుల పక్షమున మౌల్వీ అకీలు [illegible] సాహెబ్, మౌల్వీ సయ్యద్ ఏజాజు హుసేన్ సాహెబ్ వకీళ్లు గలరు. ఈ అభియోగ విచారణ ప్రారంభమయిన నాటనుండి న్యాయస్థానము ప్రేక్షకులచే నిండిపోవుచున్నది. వారు శ్రద్ధతో వాలకించుచున్నారు. పై తేదినుండి యీ గురువారము వరకు క్రమముగ విచారణ జరిగినది. ఇంకను సాక్ష్యము గైకొనుటయే ముగియలేదు. ఈ విచిత్రమగు వివాదము గూర్చి హైకోర్టువారేమి తీర్పు గావించెదరో యని అందరు ఆతురతతో నున్నారు.

సా (౧) ముద్దాయియగు మౌల్వీ మహమ్మదు అక్బరు అలీ సాహెబ్ వకీలు హైకోర్టు యిట్లు సాక్ష్యము నొసంగిరి:—౧౯౩౭ ఫిబ్రవరి నెల ౧౫ తేది గుల్బర్గా ఉపాధ్యాయుల సభ గుల్బర్గా విద్యాశాఖ [illegible] మిరులగు మౌల్వీ సజ్జాదు మిర్జా సాహెబ్ యాజమాన్యమున జరిగినది. అబ్దుల్ సలాం సాహెబ్ యీ సంఘ కార్యదర్శి. ఈ సభయందు మూడు తీర్మానములు గావింప బడినవి. వానిలో రెండు తీర్మానముల గూర్చి న్యాయవాదులకు వ్యతిరేకాభిప్రాయము గలదు. ఈ తీర్మానములను ముద్రించి కార్యదర్శిగారు పంచిపెట్టిరి. దీనిలోగల వాక్యముల గూర్చియే నేర మారోపింప బడినది. దీని వలన ప్రజలు మమ్ముల అగౌరవముగ జూచుటకు మొదలిడిరి. తీర్మానములు రహబరు దక్కన్ పత్రికలో ప్రకటింప బడినవి. గుల్బర్గా స్టేషనులో [illegible] అంటించ బడినవి.

అడ్డు సవాళ్లకు మీరు న్యాయవాది వృత్తి యందు న్నామనియు, పూర్వమొక సంవత్సరము విద్యాశాఖ యం[illegible] దుంటిమనియు, ౧౯౩౭ ఫిబ్రవరి నెల ౧౫ తేది గుల్బర్గాయందు [illegible] న్యాయవాదుల పక్షమున యీ నిరసన తీర్మానము గావింప బడినదనియు, కాని [illegible] దీనిని ఆమోదింప లేదనియు, జవాబు చెప్పిరి. అస్గరు సాహెబ్ దీనికి అడ్డుపడలేదు. దీనిని వారు ఆమోదింపవలేదు. ఫిబ్రవరి ౧౦ తేది జరిగిన సభయందు [illegible] జరిగినది. అందు మౌల్వీ [illegible] సాహెబ్ [illegible] బాలరావు [illegible] న్యాయవాదుల ప్రతి నిధులుగ నియమింపబడిరి. అభియోగము చేయుటకుగూడ నిశ్చయింపబడినది.

[illegible] ప్రశ్నలకు జవాబుగ సాక్షి మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ [illegible] సాహెబ్ తీర్మానములు గావించు కార్యాలయమునకు [illegible] తెలిపిరి.

అనంతరము శ్రీ బాలరావుగారు వకీలు సాక్ష్యమొసంగిరి. [illegible] మొదటి ముద్దాయి చెప్పినట్లే తెలిపిరి. తీర్మానములందుగల శబ్దార్థముల గూర్చియు, అడ్డు సవాళ్లు చేయబడెను. ముద్దాయి యీ శబ్దములను సభయందు పాల్గొనిన న్యాయవాదులకే అన్వయించుచున్నవనియు, పత్రికలో తీర్మానములు ప్రకటింపబడుటచే వృత్తి తగ్గినదో లేదో తాము కనిపెట్టలేదనియు, కాని ప్రజలలో న్యాయవాదుల గౌరవము తగ్గునవియు, చెప్పిరి.

అటుపిమ్మట "రహబరు దక్కన్" పత్రికా సంపాదకులగు మౌల్వీ సయ్యద్ అహమద్ మొహియొద్దీన్ సాహెబ్ విచారింపబడిరి. తాము చదివి చూచుకొని పత్రికలో ప్రకటించితిమనియు, ఆ విషయములు తమకు [illegible] బడినవనియు, తమ పత్రికకు నాలుగువేల [illegible] ప్రచారము కలదనియు, తెలిపిరి. అడ్డు సవాళ్లకు వారు ఒకరి గౌరవమునకు భంగము కలుగునట్టి వ్యాసములు, వార్తలు, ప్రకటింపమనియు, అని గౌరవభంగములు కానని తలంచియే ప్రకటించితిమనియు, ఇతరుల దృష్టియందు ఒకని హేయముగ చూడబడుటయే గౌరవ భంగమనియు, నుడివిరి.

అంత కేశవరావుగారు దేశముఖు విచారింపబడిరి. వారీ విధముగ సాక్ష్యమొసంగిరి.

గాంధీ మహారాజా గుల్బర్గాకు వచ్చుటకు కొన్ని దివసములకు పూర్వము గుల్బర్గా హైస్కూలునందు వార్షికోత్సవము జరిగినది. అందొక నాటకము జరిగినది. దానిగూర్చి న్యాయవాదులకు గౌరవ భంగము కలిగినదని వింటిని. అందుచే నేను కొందరము ప్రధానోపాధ్యాయుడగు అబ్దుల్ సత్తారు సాహెబ్ వద్దకు పోయి విచారించితిమి. వారు ప్రాతిపూర్వకముగ క్షమాపణ కోరుటకు సిద్ధమున్నామనియు, కాని [illegible] మిరులగు సజ్జాదు మిర్జా సాహెబ్ తమలో [illegible] ఏమియు తీర్మానించ కూడదని ఆజ్ఞాపించిరనియు, వారిని విచారించి ప్రత్యుత్తర మొసంగెదమనియు తెలిపిరి. దీనిలో మహమ్మదలీ సాహెబును తోడియుంటిని. కాని జవాబు రాలేదు. గాంధీగారు వచ్చినప్పుడు అబ్దుల్ సలాం సాహెబ్ కరపత్రములు పంచిరి. నేనుకూడ దానిని చదివి చూచితిని. [illegible] శ్రీ బాలరావుగారు నా చేతిలోనున్న ప్రకటన చదివి [illegible].

అడ్డు సవాళ్లకు అబ్దుల్ సలాం సాహెబ్ [illegible] కువివాదము లేదనియు, [illegible] తెలిపిరి.

అటుపిమ్మట మహమ్మదు హైదరు గారు విచారింపబడిరి. తాము యీ వివాదముగూర్చి ప్రధానోపాధ్యాయుల వద్దకు పోయియుంటిమనియు, [illegible] నాటక [illegible] క్షమాపణ [illegible] యుండుమనియు, [illegible] సాహెబ్ [illegible] చెప్పవలసినదనియు [illegible] క్షమాపణకోరుటకు సిద్ధముగ లేరండిరనియు, తెలిపిరి.

[illegible] గురువారము ప్రతివాదుల పక్షము వకీలుగారగు ఏజాజు హుసేన్ సాహెబ్ గుల్బర్గా న్యాయవాదుల సంఘకార్యదర్శియగు అబ్దుల్లా సాహెబ్ పైన అడ్డు సవాళ్లు చేసిరి. కాని సాక్షి [illegible] లేదని వకీలు సాహెబ్ ప్రశ్నలకు సరియగు ప్రత్యుత్తరము చెప్పుటకు వీలులేదనియు అట్టి మిషలు గుల్బర్గాయందున్నవనియు నుడివిరి. ప్రతివాదుల వకీలు వారలు "రహబరు దక్కన్" "[illegible]" పత్రికాధిపతులకు వ్రాసిన లేఖలు న్యాయమూర్తికి చూపెను. అస్గరు సాహెబ్ ఈ లేఖలు [illegible] పైన ప్రవేశపెట్టనందున మిషలు [illegible] చేర్చబడరాదనియు, తమ [illegible] ఏజాజు హుసేన్ సాహెబ్ "రహబరు దక్కన్" పత్రికాధిపతిని విచారించునప్పుడు కోర్టువారి దృష్టికి తెచ్చుటకు వారికి నుండిన అవకాశము పోగొట్టుకొనిరనియు, ఇవి అసలు ప్రతులు కావనియు వాదించిరి. అబ్దుల్లా సాహెబ్ [illegible] జరిగిన నాటకమునుండి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు [illegible] సజ్జాదు మిర్జా సాహెబ్ పైనున్న [illegible] వారిచే నాయకుల బంధువులు [illegible] రనియు, తెలిపిరి. అంత అడ్డు సవాళ్లు ముగిసెను. కాని వకీలు సాహెబ్ అబ్దుల్లా సాహెబ్ సాక్ష్యము మిసలు తీసికొని వచ్చిన మరియొకరోజు గైకొనుటకు కోరెను. న్యాయమూర్తి అబ్దుల్లా సాహెబ్ ఆదివారమునాడు మిసలుతో హాజరగుటకు ఆజ్ఞాపించిరి.

తదనంతరము మరి యిరువురు సాక్షులు విచారింపబడిరి ఒకరు [illegible] ఇన్స్పెక్టరుగు మొయినుద్దీన్ సాహెబ్ రెండవవారు మిర్జా [illegible] సాహెబ్ వీరిరువురు ఆ తీర్మానములు గుల్బర్గా ఉపాధ్యాయుల సంఘమునందు ఆమోదింపబడినవని ఒప్పుకొనిరి. కాని అడ్డు సవాళ్లు చేయగ మొదటి సాక్షి, తాము తీర్మానములను అగౌరవ ప్రదములని తలంచలేదని నుడివెను. రెండవ సాక్షి, తాము సభాచర్యలపై శ్రద్ధవహించకుండుటచే ఏమియు చెప్పజాలమని నుడివిరి.

[illegible] తేది బుధవారము మరి యిద్దరి సాక్ష్యము గైకొనబడినది. గుల్బర్గా [illegible] లగు, [illegible] గుల్బర్గా [illegible] పక్షమున ప్రతినిధిగానున్నట్టియు, మహమ్మదలీ సాహెబ్ మొదట విచారింపబడిరి. అస్గరు సాహెబ్ బారిస్టరు ఈ వివాదమునకు సంబంధించిన తాము రెండు పక్షములకు [illegible] ప్రయత్నించితిమనియు, కాని సజ్జాదుమిర్జా సాహెబ్ [illegible] సాధ్యపడ లేదనియు, మహాత్మ గాంధీగారు వచ్చినప్పుడు తీర్మానముల ప్రతులు [illegible] పంచిపెట్టుచుండ తాము చూచితిమనియు, తమకు కూడ నొక ప్రతి నొసంగ బడినదనియు, మహమ్మదలీ సాహెబ్ తెలిపిరి. [illegible] సజ్జాదు మిర్జా సాహెబ్ తీర్మానముల ప్రతులను [illegible] చదివి వినిపించిరనియు, [illegible] రనియు, [illegible] ఏజాజు హుసేన్ సాహెబ్ అడ్డు సవాళ్లు చేసిరి. [illegible] తీర్మానములు అగౌరవప్రదము అని [illegible] సజ్జాదు మిర్జా [illegible] బడినదనియు, [illegible] చెప్పిరి. ప్రతివాదుల వకీలు సాహెబ్ యీరీతి కొన్ని సవాళ్లు చేసి సాక్షి [illegible] తెలుపరచుటకు ప్రయత్నించెను. కాని అస్గరు [illegible] సాహెబ్ యిట్టి సవాళ్లు చేయుట న్యాయ విరుద్ధమని అడ్డుపడి [illegible] వాద ప్రతివాదములు జరిగెను. కాని న్యాయమూర్తి

జ్ఞాపకమున విరమించబడెను. తదనంతరము ప్రతినిధులు న్యాయవాది కొన్ని వాక్యములు చేసెను.

శుంఠ పోలీసు అను ఉద్యోగులు మహమ్మదు పాషా కీలు వహమ్మగల్ నా॥ స్టాఫీలోనే విచారించబడె ... వారు పూర్వము సాక్ష్యము చెప్పిన రీతినే నుడివిరి. తాలూకాల సాక్ష్యములను ఎవరేగా నా నేణా సా॥ అస్థ సాక్ష్యమేమియని నెలవారీ న్యాయవాదులు విచార్ణా చేయగా పోలీసు ... శాసనము వలన దురభి ప్రాయము గలిగి యున్నట్లు తమకు తెలియదనియు, తీర్మానములు ఆగోచర ప్రమను అనియు, తెలిపిరి. అనంతరము వారి విచారణ ముగిసెను.

[illegible] ప్రారంభ మయ్యెను. వాది ప్రతివాదులు పరస్పర [illegible] న్యాయమూర్తి దృష్టి పథమునకు తెచ్చిరి. అనంతరము [illegible] సాక్ష్య మొసంగిరి. సాక్షి [illegible] విచారించుచు, వారిని ప్రజలతో వాదించవలెను [illegible] తెలిపెను. [illegible] తీర్మానములు అగోచర [illegible] గావనియు, [illegible] సందర్భములో [illegible] ప్రశ్నించగ న్యాయవాదులకు [illegible] చెప్పి [illegible] సల్పిరి [illegible] తెలిపెను.

అనంతరము అప్పటి నా॥ బారిస్టరు [illegible] తెలిపెను [illegible] న్యాయమూర్తి [illegible] ఎల్.ఎల్.బి [illegible] తెలిపిరి. [illegible] ప్రతివాది పక్షమున [illegible] న్యాయమూర్తి [illegible] రామచంద్ర నాయుడు గారు [illegible] ముందు ప్రతివాదులు [illegible] చెప్పిరి.

అంతట న్యాయమూర్తి అభిప్రాయమును [illegible] చేసిరి. అంతట [illegible] ప్రతివాదుల [illegible] అని ఆజ్ఞాపించిరి.

ఆంధ్ర విద్యార్థి సంఘము

ఈ సంఘముయొక్క కార్య నిర్వాహకుల ఎన్నికలు సోమవారము (అ౯ నవంబరు, అ౦ [illegible]) నాడు సాయంత్రము [illegible] గంటలకు శ్రీయుత [illegible] బారిష్టరు గారి ఆధ్వర్యమున జరుగును. సభ్యులందరు సకాలమునకు [illegible] చేయ ప్రార్థితులు.

ఇట్లు
అ. రామచంద్ర రావు కార్యదర్శి.

విడిలిం

తెనుగు సనాతన ధర్మము	వెల	1 0 0
,, సనాతన ధర్మ దీపిక		0 1 0
(హరిలాను చిత్రకథలు)	,,	1 0 0

మంటుగ. వెంకటరమణయ్య
(ఖమ్మంమెట్టు నిజాం)

బర్కేనుహెడ్ ప్రభువు ప్రకటనము

ఇండియా మంత్రియగు బర్కెనుహెడ్ ప్రభువు ఇండియాను గురించి [illegible] ఇండియాలో ప్రకటించిన దానిని [illegible] తెలిపిరి.

సిలోను రాయలు కమీషను

సిలోను ప్రత్యేక రాయల్ కమీషను పని ప్రారంభించినది. కొలను కార్యదర్శి [illegible] సాక్ష్యము కోరెను.

సైనికదళ స్థాపనము

శ్రీయుత వామన రామచంద్రనాయుడుగారు [illegible] హిందూసేవా దళముయొక్క [illegible] సేవకుల [illegible] తెలిపిరి. [illegible] భారతీయులకు [illegible] అవమానించిరనియు, హిందూ ముస్లిం [illegible] చెప్పిరి.

బ్రిటిషు లేబరునాయకులు

[illegible] బ్రిటిషు లేబరు నాయకులు [illegible] ప్రకటించిన విషయములు [illegible] భారతీయుల [illegible] తెలియుచున్నది.

అ. భా. సంఘ సంస్కారసభ

ఈ సమావేశము [illegible] చెన్నపురిలో శ్రీయుత [illegible] గారి అధ్యక్షతన జరుగును. చెన్నపురి [illegible] మహోత్సవ [illegible] బడిరి.

పత్రికా రచయితల మహాసభ

చెన్నపురియందు "హిందూ" పత్రికా కార్యాలయమున శ్రీయుత [illegible] అయ్యంగారి అధ్యక్షతన సభ జరిగినది. మహాసభ అధ్యక్షత పదవికి శ్రీయుతులు [illegible], రామానంద చటర్జీ, సి. వై. చింతామణిగార్ల పేర్లు సూచింపబడినవి. [illegible] నిర్ణయించబడినది.

[illegible]

ఈ [illegible] మహాసభలో [illegible] ఒప్పుకొనిరి.

[illegible]

[illegible] కార్యదర్శి [illegible] చెప్పిరి.

[illegible]

[illegible] తెలుపబడినది.

శ్రీ. సదాశివ అయ్యరు గారు

పూర్వము మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగ నుండిన సర్ టి. సదాశివ అయ్యరుగారు [illegible]

బౌద్ధ మహాసభ

[illegible] బౌద్ధ మహాసభకు [illegible] ప్రభుత్వము [illegible] బౌద్ధ సభయందు పాల్గొనుటకు [illegible] చున్నారు.

దేశీయరాజ్యముల ప్రజల మహాసభ

దేశీయరాజ్యముల ప్రజలమహాసభ [illegible] డిసెంబరు తారీఖులలో బొంబాయి నగరమున జరుపుటకు నిశ్చయింపబడినట్లును, [illegible] శాశ్వతమైన సంఘ సభ ఏర్పడినట్లును తెలియుచున్నది. చెన్నపట్టణమందిట్టి సభయొకటి [illegible] జరుగునట్లుగూడ నిశ్చయింపబడియున్నది. ఈ రెండుచోట్ల రెండుసభలు ఒకే మాసమునకే జరుగుట తోచుచున్నది.

బొంబాయిలో సభవిషయమై [illegible] అను [illegible] నియమము ఏర్పరుప బడినది.

దేశీయ రాజ్యములు బ్రిటిషు ప్రభుత్వము

[illegible] పరస్పర సంబంధములను [illegible] ఒక కమిటీని ఇండియా మంత్రిగారు ఏర్పరుప నిశ్చయించిరనియు [illegible] ప్రకటించిరి.

[illegible] టెలిఫోనులు

చాల దూరము [illegible] ఇంగ్లీషు [illegible] టెలిఫోనులు [illegible]

[illegible]

[illegible]

బాల్యవివాహ నిరోధ చట్టము

—

శ్రీ శారదాపీఠ జగద్గురు

శంకరాచార్యుల వారు

నేను కాశ్మీరమునందలి జగద్గురు శ్రీ శంకరాచార్య శారదా పీఠాధిపతి నగుటచే నేనిటుల తంతి వార్త నంపితినను వార్తను నమ్మి పలువురు నాకు వ్రాసియున్నారు. వారిసంశయములను తొలగించుటకు నేనీ ప్రకటన నిప్పుడు చేయుచున్నాను. గవర్నరు జనరలునకు నే నట్టితంతివార్త నెంతమాత్రమును పంపియుండలేదు. మరే శంకరాచార్య పీఠాధిపతియైన పంపెనేమో నాకు తెలియదు. బాలురకు ౧౮ ఏండ్లును బాలికలకు ౧౪ ఏండ్లును వచ్చువరకును వివాహములు చేయకూడదనియే నేను రూఢిగా తెలుపుచున్నాను. హరవిలాస శారదాగారు ఉపపాదించిన చట్టమును నిటులనే యున్నది. కాశీనగరము నందలి పణ్డితులు పలువురుగూడ దీని నామోదించియున్నారు. అతిబాల్య వివాహములు కేవలము మూఢాచారము. ఇది యట్టి అనాగరిక పద్ధతి. శారీరకముగను నైతికముగను కూడ నిది చాల హానికరము. ఈ పద్ధతిని నిర్మూలించుట ధర్మమును న్యాయమును గూడనై యున్నది. దీనివలన బలహీనులకును దీనులకును మహోపకారము కలుగును. అతిబాల్య వివాహము వలన హిందువులలో బాలవితంతువుల సంఖ్య మితిమీరిపోవుచున్నది. వారిలో చాలమంది అవివేకశిశువులు అనుభవము లేకుండ ప్రపంచమును యెఱుగకయే వాడిపోవుచున్నవి. వారిలో చాలమంది అనాథలును అరక్షితలునై యున్నారు గాన హిందువులలో అతిబాల్య వివాహ దురాచారమును నిర్మూలించుట మిక్కిలి అవసరము. ఈ దురాచారము హిందూ సంఘమును హాని నొనరించు చున్నది. ఇట్టి దురాచారమును రూపుమాపి హిందూసంఘమునకు మహోపకార మొనరించు సదుద్దేశముతో నుపపాదింపబడిన యీ చట్టమునకు ఎవరును నిరోధములను కలిగింపగూడదు. స్త్రీలకు, ముఖ్యముగా బాలికలకు వైధవ్యముకంటె మహాపదకేమియు మఱేదియును లేదు. వారందరును దాంపత్యజీవనము సుఖభాగినులగుచున్నారు. ఉత్సాహమును సంతోషమును వారికి దూరమగుచున్నది. ఇది సర్వత్ర నలుగురు చూచినది. ఇది వర్ణనమును నెఱుగజాలని వ్యాధిరాశులై మర్యాదను గోల్పోయి నిచ్చలికి పాల్పడినవారి దుర్గతిని నువ్వు పనిచేయలేను. మనుస్మృతి మున్నగు స్మృతులలో బాల్యవివాహము లామోదింపబడలేదు. (మనుస్మృతి మూడవ ప్రకరణము ౭౪ శ్లోకము) కావున నిది శిక్షకిని మతమునకును గూడ విరుద్ధము. దీనిని నిరోధించుట వలన సహాగమనము (సతి) వంటి నాశకరములు నివర్తింపగలవు.

—

గ్రంథస్వీకారము

శృంగార సంధ్య

గ్రంథకర్త—శ్రీయుత భాగవతుల నృసింహ శర్మ గారు. ప్రకాశకులు వేంకటమిత్ర గ్రంథమాల. బరహంపురము గంజాము జిల్లా. వెల ౧—౦—౦.

ఇది యొక చక్కని ప్రబంధము. ఇందలి కథ కాళికాపురాణమందున్నదని గ్రంథమందు తెలుపబడినది. కథాసారాంశమేమన, బ్రహ్మ సంధ్యయను కాంతను, మన్మథుని సృజించి కాముకోద్రిక్తుడై సంధ్యను గామింప యోగిరాయడగు శంకరుడది జూచి బ్రహ్మను పరిహసించెను. బ్రహ్మకు బుద్ధివచ్చెను. పిమ్మట బ్రహ్మ శివ్వణుని గృహస్థాశ్రమమందు ప్రవేశపెట్ట సంకల్పము కలిగెను. దక్ష ప్రజాపతి కూతురై పుట్టిన సతీదేవి పెట్టికల శివునకు భార్యగా జేసిరి. ఈశ్వరుడు భార్యగా సతి దొలుడయ్యెను. అంత కొంత కాలమునకు దక్షుడు యజ్ఞము చేయుచు సంతతశ్మశానవాసియగు శివుని నతని భార్యయగు సతిని నావ్వానింపక పోయెను. "పతిపతీయోగ విస్మృతదేహా తాం జన్మ శైలవధూ ప్రపదే" అని కాళిదాసు వర్ణించినట్లు ప్రాణముల బాసెను. శంకరుడిది యోర్వజాలక పోయెను. ఉగ్రరూపుడై వీరభద్రుని సృష్టించి యజ్ఞధ్వంసము చేసెను. అనంతరము సంధ్యయను తపస్సు చేసి అరుంధతి జన్మమెత్తి వశిష్ఠుని పెండ్లాడిన విధము తెలుపబడినది. ఈ పౌరాణిక కథను నృసింహశర్మ గారు పద్యగద్యాత్మక ప్రబంధముగా నిర్దుష్టముగ శైలిని రచించియున్నారు. మధ్యకాలపు ప్రబంధ కవుల రీతి శబ్దాలంకారములతో నింపుగాడి వర్ణనలతో గ్రంథము నింపక యీ కవిగారు రసోచితముగ శైలిని వ్రాసియున్నారు. శైలి ధారాళముగను, రసవంతముగను నున్నది. కవి శైలిని జూపుటకు గొన్ని పద్యముల నుదాహరించెదము.

సీ॥ నిగమముల్ నాంగములెల్ల నుగమములుగ ।
నెఱిగి సకలవిద్యాకలంబు నెఱిగి తుదను ।
నాయమ సంశోక్కురే స్త్రీ విధేయులగుచు ।
పశ్చలము గాంచె నిగమ విజ్ఞానమహిమ॥

ఇది మాహేశ్వరుడు నగ్నుడైయుండినప్పుడు బ్రహ్మాదుల జేసిన హేళనము.

ఉ॥ తక్కువయయ్యెనా వలపు దగ్గఱకున్
జనుదెంచి వంత నే ।
మెక్కుల దాపుమంటివో కడిందిగ
అజను దాపువంటివో ।
అక్కట నిప్పుడామునికుడా కృతి
గాంచిభయాంబు గొంటివో ।
చక్కనిబాల, నే పవ పక్షాలని నా
నిగ నాశ్మ నొంచితో॥

ఇది కాముకుడైన శివుని లీలావిలాసము

గీ॥ కాలమునుగాని కేలనాభీలముగను ।
కాలనిరోధి యుగ్రుడై కాలగళుడు ।
భయదపంచ గ్రపాకార జ్వాలమునగ ।
భగ్నవర్ణుని బ్రహ్మాండ భాండమదర ।

ఇది రుద్రుని రౌద్రమును వెలిబుచ్చుచున్నది.

ఈ ప్రబంధమునందలి "భావశబలం" మార్గము నవుపరిశీలించెను. భారతి కళాశాలీకులు సభలోక్కొన వారందరు దీనినొక్కమారు చదివి యానందింపవలెనని కోరుచున్నాము.

కేంద్రసంఘ వార్తలు

(కార్యదర్శి)

—

ప్రచారము

శ్రీయుత మాదిరాజు గారు, శ్రీయుత లక్ష్మణ శర్మగారు, మెదకు నిజామాబాదులలోని కొన్ని ప్రాంతములకు గ్రంథాలయోద్యమ ప్రచారమునకై గత గురువారము నవాబ్స్య మున్నము నుండి వెళ్ళినారు. వీరు నిజామాబాదు జిల్లాలోని నిర్మల వరకు వెళ్ళగలరు. గ్రంథాలయాభిమానులును ఆంధ్ర భాషాభిమానులును వీరికి తోడ్పడ ప్రార్థితులు.

గ్రంథాలయ మహాసభ వగైరా

ఈ మహాసభ సువత్సరీదస్వర్థము క్రింద సూర్యాపేటలో జరుగవలసి యుండెను. అధికారులు అటంక పరచినందున ఆగిపోయినది. ఇప్పుడు హైకోర్టు తీర్మానము వలన అటంకము తొలగినను, సూర్యాపేటలోని సోదరులు సభల విషయమున శ్రద్ధ వహించుచున్నట్లు కానరాదు. మంత్రముమీద సూర్యాపేటలో గాని వరంగల్లులో గాని సభల సమావేశము చేయుటకై యత్నించుచున్నాము.

లఘుపుస్తకములు

కేంద్ర సంఘమునుండి నిజాం రాష్ట్రాంధ్రులు మున్నగు చిన్న పుస్తకములు వి. పి. ద్వారా గ్రామములు తెప్పించుకొని చుట్టుపట్టుల వ్యాపింప జేయుచున్నారు. ఈ విషయమునందు విశేషము కంట్రాక్టరు గారు (అంజనిగ్రామ వాస్తవ్యులు) చూపిన దేశాభిమానము ప్రశంసనీయము. వీరి పద్ధతిని జిల్లాలలోని సోదరులు అనుకరించుట చాల మంచిపని. ఒక రూపాయి వెలగల పుస్తకములకు టపా ఖర్చు నాలుగణాలగును. మనియార్డరు రెండణాలగును. ప్రతి తాలూకానుండి ఒక్కొక రూపాయి గ్రంథములు తెప్పించి తమ చుట్టుపట్టున వ్యాపింపజేసినచో దేశమున ప్రబోధము కలుగగలదు. గ్రంథాలయాధిపతులు ఈ విషయమున యత్నింతురు గాక.

హైకోర్టు తీర్పు

విద్యావిషయిక సభలలో ఆయిన తీర్పు పుస్తకము తెలుగులోను ఉర్దూలోను మాయొద్ద కలవు. ప్రతి గ్రంథాలయము నందును వీని ప్రతులు ఉంచవలయును. వీనికి కూడ తక్కిన పుస్తకముల వలెనే నంబరు వేసి పుస్తకముల పట్టికలో చేర్చుట ఉపయోగకరము. గ్రంథాలయాధికారులు ఈ విషయమును మరవవలదని హెచ్చరించుచున్నాము. ఈ రెంటివెల రెండణాలు మాత్రమే. అర్థణా టపా టికెటు కూడ పంపించదగును.

ఆంధ్ర జనసంఘము, కుక్కునూరు

దేశోద్ధారక గ్రంథాలయ వార్షికోత్సవమును, ఆ సంఘముయొక్క సమావేశమును జరిపిన శ్రీయుత శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారి యాధిపత్యమున జరిగిన వార్త సభలో మాట్లాడుచు శ్రీ శతావధాని గారు నిజాము రాష్ట్ర ఆంధ్ర సోదరుల విషయమున చూపుచున్న సౌహార్దము స్తవనీయము. ఈ కార్యమునకు ప్రధానముగ కారకులైన శ్రీయుత శ్రీ... శర్మగారు అభినందన పాత్రులు

శౌర్యధని ఝూన్సీ రాణి

నేడే. విలిపెంట్లు సతి అనునొక ఆంగ్లేయ స్త్రీ ఝూన్సీ లక్ష్మీబాయిని గూర్చి ఇట్లు వ్రాయుచున్నది:

సామాన్యముగా చరిత్ర పుస్తకములందు కావలసిన కథను నేను తెలిసికొంటిని. ఒక వృద్ధ గృహస్థునింట ఒక చిత్రపటము చూచితిని. అందొక స్త్రీ గుర్రముమీద స్వారీ చేయుచు రెండు కత్తులను ఝళిపించు చుండుటను చూచితిని. ఇదెవరి చిత్రము అని నేనడుగగా "ఝూన్సీ రాణీ" యని అవృద్ధుడు ప్రత్యుత్తర మిచ్చెను. అంత ఆమెనుగూర్చి విన్న కథలను, సిపాయీల యుద్ధమునుగూర్చి వినిన విషయములను జ్ఞప్తికి తెచ్చుకొంటిని. ఆ యుద్ధము నాటికి నేను చాల చిన్నదానను, ఝూన్సీపేరు మాత్రము విన్న జ్ఞాపకము నాకు బాగా గలదు. ఒక హిందూరాణి బ్రిటిష్ సేనలపైకి తన సేనను నడిపించి బ్రిటిష్ సేనల కలవర పరచి నదరి చేసినట్లు నాకు జ్ఞాపకము.

సిపాయి యుద్ధమయి ౭౦ సంవత్సరములైనది. ఆవృద్ధుడు నాకు ఝూన్సీనిగూర్చి అపూర్వములగు కథల ననేకముల చెప్పెను. ఆ వృద్ధుడు తన ౧౩ వ ఏట ఝూన్సీ వీరకృత్యములను కండ్లార గాంచెను. ఆమె గ్వాలియరు సంస్థానమునకు రాణియై విలసిల్లి ౧౮ దినములు రాజ్య పరిపాలన గావించిన వైభవము నాయనకు పూర్ణముగా జ్ఞాపక ముండెను. ౧౮౫౮ సంవత్సరము జూను లో ఆమె మరణమునకు పూర్వము కొన్ని నెలలు క్రిందట నానాసాహెబుతో చేరి సిపాయి తిరుగుబాటు (౧౮౫౭ ప్రథమ భారత స్వాతంత్ర్య యుద్ధము) ను దేదీప్యమానముగా నడిపించిన సంగతి ఆయన నాకెరుక పరచెను. ఆ కాలములో సర్ హ్యూ రోజ్ సేనాని ఎన్ని సంస్థానములనో అవలీలగా కబళింప గలిగెను గాని అప్పటికి ౨౦ సంవత్సరము లయినను నిండని ఆవీరవనిత ఝూన్సీ రాణిని స్వాధీన పరచుకొనుట కొరకు [illegible] దిగివచ్చిరి. "రోజ్" ఆమెను మొదట ఝూన్సీ కోటనుండి తరిమివేసెను. ఆమె ఇంకొక ప్రక్కకోటను స్వాధీన పరచుకొనెను. ఇట్లు ఆమె కోటనుండి కోటకు తరుమ బడినను నిరుత్సాహము నొందక తనవద్ద మిగిలియున్న స్వల్ప సైన్యముతో గ్వాలియరుచేరి సోదర సంస్థానాధిపతుల సహాయము నభిలషించెను. అప్పటికే స్వదేశ సంస్థానాధిపతులు బ్రిటిషు వారితో పోరాడు ప్రయత్నములనుండి విముఖులైరి. గ్వాలియరు అధిపతి సింధ్యా మహారాజు లక్ష్మీబాయి కోరికను నిరాకరించుటకు ధైర్యములేక, రాణికి ఝూడిన్ [illegible] సుఖములన్ బడియు వచ్చునే అని రాజ్యమును వీడి ఆగ్రాకు బరారియై బ్రిటిషువారి శరణు జొచ్చెను. ఝూన్సీ రాణీ మహారాజా యొక్క సహాయమును బడయజాలనందున ఆసంస్థానపు సామంతులను, ఉద్యోగీయులను సహాయము కోరెను. ఈ సామంతులు కూడ [illegible] భీరువులైరి.

సోదర సంస్థానాధిపతులచేత అలక్ష్యముగా చూడబడి సహాయము నిరాకరించబడిన పిమ్మట ఈ వీరవనిత తానే గ్వాలియర్ రాణిగా ప్రకటించుకొనెను. వెంటనే ఆమె గుర్రము నెక్కి నగరు(?) పర్యటించుచు వీధిలోనికి పోయి నాటి కోట గొట్టుకు సిపాయీలకు ఆజ్ఞ నిచ్చెనట. పిమ్మట కోట లోని ఖజానా నుక్కొగిని పట్టుకొని ఖజానాను స్వాధీనము చేసికొనెను. ఈ సామ్రాజ్య వ్యాప్తపరచుటకు సైనికులు తమ తమ గ్రామములకు పోయియుండ బ్రిటిషు సేన గ్వాలియర్ కోటను ముట్టడించు చున్నదను వార్త వినవచ్చెను. అప్పటి కామెవద్ద స్వల్పమగు సైనిక బలము మాత్రమే యుండెను. ఆమె ధైర్యము చలింపలేదు. ఆ కోటనుండి విశ్వాసపాత్రులగు సైనికుల తోడనే ఆమె పోరాటమును సాగించెను. ఈ పోరాటమునందు ఆమె మిగిలియున్న సైనికులతోపాటు 'కాంప్రకోటి' కి తరుమ బడెను. ఆమె భుజముపై బలమగు గాయము తగిలిన దనియు, అట్టి యుద్ధమున ఆమె చలింపక నాను తన్ను ముట్టడించుచు మన్నారనియు, సజీవముగా తన్ను పట్టుకొనుట కత్తుల నొసంగ బడినదనియు వార్త ఆమె కెరుక బడెను.

ఈ సంగతి వినుట తోడనే విదేశీయులచే జిక్కుట కామె ఇచ్చగించక గడ్డితో ఒక పెద్దచితిని నిర్మింప వలెనని ఆజ్ఞాపించెను. చితి ముట్టించబడెను. ఆ వీరవనిత గుర్రము నెక్కి గుర్రముతో సహా చితిలోనికి దూకుటకు ప్రయత్నించెను కాని గుర్రము అగ్నిలో దూకుటకు నిరాకరించెను. అంత ఆమె తన్ను గుర్రము మీదనుంచి ఎత్తి చితిలో వదలవేయుమని మిగిలియున్న తన సైనికుల కాజ్ఞాపించెను. వెంటనే వారామెను అగ్ని గుండమున పడవేసిరి, అట్టి అగ్ని జ్వాలిగల మొనవచ్చు ఎర్రని "ఝూన్సీరాణి కాలి పైగల చెప్పులు ఏమైనవి మాకు దొరకదు [illegible] చెప్పండి" అని అరచెను.

ఈవిధిగా లక్ష్మీబాయి బ్రిటిషు వారితో పోరాడి [illegible] దేశపు వీరవనితయును 'జోన్ ఆఫ్ ఆర్క్' వలె అగ్ని గుండమున పడి స్వర్గము నలంకరించినది.

ఝూన్సీరాణీ బడీమర్దానీ।
దునియామేం కరగయీ నిసానీ
ఝూన్సీరాణీ బడీ మర్దానీ॥
పహాడ్ మేం తోప్ చలాయీ।
సడక్ మేం గోలీ లగాయీ।
ఝూన్సీవాలీ బడీమర్దానీ॥
జంగ్ మేం ఆగ్ లగాయీ।
అరె వహ రాణీ మర్ గయీ।
ఝూన్సీరాణీ బడీ మర్దానీ॥

(సమవర్తిని)

కాకతీయ గ్రంథమాల

వరంగల్లు

ఈ గ్రంథమాలలోని ప్రథమ సంవత్సర ప్రచురణములగు వసుంధర (నవల) ఆంధ్ర మంత్రులు (చరిత్రము) విక్రమార్క్వశీయము (ప్రబంధము) మా చందాదారులకు జనవరి ౧వ తేదినుండి పంపుచున్నారము. ప్రవేశ రుసుము పోస్టేజీతో గలసి మూడు పుస్తకముల వెల రు ౩-౦-౦లు మాత్రమే. కలవు చందాదారులు కాదలచినవారు ఆలసించినచో నిరుత్సాహ పడవలసివచ్చును. శేషాద్రిరమణకవుల గ్రంథములన్నియు మాకార్యస్థానములో దొరికును.

దేవులపల్లి వేంకటాచలపతిరావు

మేనేజరు

ప్రకటన

ఇందువలన సమస్తజనులకు తెలియజేయునదేమనగా:— జిల్లా కరీంనగరము తాలుక పరకాలలో చేరిన తిర్మలగిరి గ్రామ కాపురులయిన శ్రీ ముసిపట్ల వేంగళ కిష్టయ్య గారు నాకు దత్తు జనకులు. నాకు బాజాబితా ముతబన్న మంజూరి అయినది. అదిగాక వారి యాస్తినంతయు నా స్వాధీనము చేసినారు. వృద్ధులయినందున యీ పది సంవత్సరములకు పూర్వమే విశ్రాంతి వహించియున్నారు. కాని ప్రస్తుతము వారు వార్ధక్యము చేతనవస్థిర చిత్తులై వృథాగా తమ పేర పట్టాభూములలోగల భూమిని తాకట్టు పెట్టుటకు విక్రయించుటకు నుద్యుక్తులై పరిభ్రమించుచున్నారు. కావున యెవ్వరును వారి మాటలు నమ్మి యేటి తాకట్టు పత్రము కాని విక్రయ పత్రము కాని వారిచే వ్రాయించుకొనరాదు. వారి స్వాధీనములో యెట్టి యాస్తియు భూములును లేవు. వారికి విక్రయించుటకు గాని తాకట్టు పెట్టుటకు గాని మంజూరు చేయుటకు గాని హక్కులేదు. ఎవరైన వ్రాయించుకొన్నచో చెల్లబోదు. అందువలనగు నష్టములు వారే భరించ దగినవారగుదురు.

౧౦-౩-౩౭ ఫ. } ముసిపట్ల పట్టాభిరామరావు
తిర్మలగిరి మౌ॥ } దేశ్ ముఖు.
పరకాల, జి॥ }
కరీంనగరం.



విత్తనములు — మొలకలు

టమాట

పలువిధములైన బీనస్, గోబి, పెద్ద మిరపకాయ, గోబిపువ్వు, వంకాయ, మొక్కజొన్న, నోలుకోల్, బెండకాయ, బటాని, టమాట యింక ఇతర కూరకాయ, పుష్ప విత్తనములు మరియు మొలకలమ్మబడును. తోటలు వేయు విధములు తెలుపుదుము. వృక్షముల గూర్చి సలహానిత్తుము. వెలలు తెలుపు పట్టిక ఉచితము.

ఎం. ఆర్. సిద్ధరామయ్య ఎఫ్ ఆర్. ఎచ్. ఎస్ (లండన్)

తోటపని వ్యవసాయ నిపుణుడు.

హాయిపరు హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,

బులెటిన్ ఆఫీసు సమీపమున.

ఎం. జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

కేం[illegible]లు.

ఎల

[illegible] ప్రకటలు.

మార్గములు	,,	౦౮	,,
నిజాం రాష్ట్రము యొక్క పరగణాల (ముద్రణమునారి)	,,	౧-౦	,,
నల్లగొండ జిల్లాలో ఆంధ్ర పల్లెలు ౧ భాగము	,,	౧౬	,,
నల్లగొండ జిల్లాలో ఆంధ్రపల్లెలు ౨ భాగము	,,	౧౬	,,
విద్యావిషయిక సభలను గూర్చి హైకోర్టు తీర్పు (ఉర్దూ)	,,	౧౬	,,

ఈ గ్రంథములు నిజాం రాష్ట్రములోని ప్రయాణార్థులకు చదివి తీరవలసినవి. నెంబరి వ్రాయుడు.

మాడపాటి హనుమంతరావు

కార్యదర్శి, ఆంధ్రపరిషత్ చిక్కడపల్లి హైదరాబాదు

రయ్యత్

(ఉర్దూ వార పత్రిక)

అజాదు అండు ఏ తేది మొదలుకొని ప్రతి గురువారము హైద్రాబాదునుండి వెలువడును. ఇందు దేశ వాసుల కనుకూలములగు నైతిక, సాంఘిక, విషయములను ముఖ్యముగా రాజకీయ విషయములును, సమయానుకూలమున యోగ్యమగు చిత్రములును, ముద్రింపబడును. డబల్ క్రౌన్ సైజున ౧౨ పేజీలతో నుండును. సంగీ చందా రు ౬-౦-౦ లు.

మేనేజర్ రైయతు కార్యాలయము

గుల్జారు బజారు

హైద్రాబాదు దక్కను

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపనీ"

యొక్క—హిందూదేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్నిరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్—గోకుల్దాసు మార్జీ

౨౫౩ జనరల్ బజారు సికింద్రాబాదు (దక్కన్)

ప్రఖ్యాతిసిద్ధి జెందినది. రిజిస్టరు చేయబడినది.

వా. గౌరీశంకరవర్మ అండు కో

మావద్ద సంస్కృతాంధ్ర గ్రంథములును వైదిక, జ్యోతిష, వైద్య, నాటక, పద్య కావ్యములును, ఇంగ్లీషు, ఉర్దూ, స్కూలు పుస్తకములును, సమస్త గ్రంథములును దొరకును, పుస్తకములను వి. పి. గా, పంపగోరువారు సగము సైకము ముందుగ మనియార్డరు ద్వార పంపవలయును. పుస్తకములకు వ్రాయువారు జవాబుకొరకు వ్రాయవలయును. జవాబు కొరకు వ్రాయనివారలకు జవాబు వ్రాయబడదు.

ఆంధ్ర బుక్కు డిపో,

౪౭౬, రసిడెన్సి పెద్దగడియారం చౌరస్తా దగ్గర

హైద్రాబాదు దక్కను.

ప్రభుత్వావసరములు పూర్తిజేయును.

—•—

ప్రపంచమం దందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను ఉపయోగించును. జమైకాలోని కింగ్స్ టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా నందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజన కారియని మీకే తేటపడును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవనియును, తక్కువ వ్యయముగలవనియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.

బొంబాయి సైకలు ఏజెన్సీ

కె. వి. రా... మోటర్ స్ట్రీటు. టెలిఫోను నం. ౨౧

Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The ... of Jamaica; at ... Cape-town, South ... several government ... Australia—to ... Deep, ... forced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much ...er *rated* capacity.

... Brothers Screen Commercial Car - - -

Dodge Brothers Touring Car - - - - -

Graham Brothers 1-Ton Chassis - - - - - - -

Graham Brothers 1½-Ton Chassis - - - - - - -

Delivered

అందు మోటారు లిమిటెడ్.

౫౨, ౫౩, జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్.)

DODGE BROTHERS COMMERCIAL CARS

G. No. N. 45. REG. ... 2185

గోలకొండ పత్రిక

మొజంబజారు హైదరాబాదు, దక్కన్.

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధ సంవత్సరము ,, , ౩-౧౨-౦

విడి ప్రతిక ౦-౧-౮

STAMP

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.